# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దినపత్రిక
TELUGU DAILY NEWS PAPER

సంపుటి:04 సంచిక: 48 ఆదివారం 29.03.2026 పేజీలు: 08

Published By: Hydarabad - Rangareddy - sangareddy - Medak Nalgonda - warangal - Mahabubnagar - Karimnagar


## రాఘవ కన్స్ట్రక్షన్స్ అంశంపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: తెలంగాణ కెరటం: అసెంబ్లీ సమావేశాలు వాడీవేడీగా జరుగుతున్నాయి. సభలో ప్రతిపక్షాలు లేవనెత్తిన రాఘవ కన్స్ట్రక్షన్స్ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాక్ష్యాధారాలతో సమాధానమిస్తూ, ఇప్పటికే ఆ సంస్థకు నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. రాష్ట్ర ఖజానాకు గండి కొడుతూ సాగే అక్రమ మైనింగ్ వ్యవహారాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో అత్యంత కఠినమైన వైఖరిని ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి ఎక్కడ గండి పడినా, ఖనిజ సంపద దోపిడీకి గురైనా తాము చూస్తూ ఊరుకోబోమని, అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మైనింగ్ శాఖ జరిపిన విచారణలో భాగంగా రాఘవ కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి భారీ మొత్తంలో పన్నులు వసూలు చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. సినరేజ్ ఛార్జీల కింద రూ. 1,52,97,825, అలాగే పర్మిట్ ఫీజు కింద రూ. 22,25,446 మొత్తాన్ని ప్రభుత్వం ఇప్పటికే ఆ సంస్థ నుండి కట్టించుకుందని ఆయన సభకు తెలిపారు. ఎవరైనా మంత్రుల పేర్లు చెప్పుకుని లేదా రాజకీయ పలుకుబడితో పన్నులు ఎగ్గొట్టాలని చూస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ఖజానాకు రావాల్సిన ప్రతి పైసాను వసూలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయడంలో రాజీ పడేది లేదని ఈ సందర్భంగా ఆయన తేల్చి చెప్పారు.

## వేములవాడలో రాములోరి కళ్యాణం



వేములవాడ: తెలంగాణ కెరటం: దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో శుక్రవారం శ్రీసీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, ఎస్పీ మహేశ్ బి గితే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సుమారు 50 వేల మంది సందర్శకులు హాజరవుతారని అంచనా వేసి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.



# మూటల్లోనే.. సీజ్ ఫైర్!

2

కొనసాగుతున్న దాడులు

అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో 36మంది ఇరానీయన్లు మృతి

ప్రతికారంగా సౌదీ అరేబియా ఎయిర్‌పోర్టుపై బాంబుల వర్షం

భారీగా ఆస్తి నష్టం.. అమెరికా ఆయిల్ రవాణా విమానం ధ్వంసం

10 మంది అమెరికన్ సైనికులకు గాయాలు

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో పశ్చిమాసియా అగ్నిగుండంలా మారింది. 29 రోజులుగా వార్ జరుగుతోంది.. ఒకరిపై ఒకరు పట్టు సాధించాలని అత్యాధునిక ఆయుధాలతో పోరు చేస్తున్నారు.. ఒక వైపు శాంతి మంత్రం పటిస్తున్నా.. దాడులు ఆగడం లేదు.. తాజాగా అమెరికా, ఇజ్రాయెల్.. ఇరాన్ ఆర్మీ క్యాంపులపై జరిపిన దాడుల్లో 36 మంది ఇరానియన్లు మరణించారు.

తెలంగాణ కెరటం:

## బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు: టీఎంసీ, బీజేపీల మాటల యుద్ధం



హైదరాబాద్: తెలంగాణ కెరటం: బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం రసవత్తరంగా సాగుతోంది. అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ విమర్శలు-ప్రతివిమర్శలతో మాటల యుద్ధానికి దిగుతున్నాయి. బెంగాల్‌లోని రాణిగంజ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ సర్కార్‌పై మమతా బెనర్జీ విమర్శలు గుప్పించారు. బెంగాల్‌ను నాశనం చేయాలని బీజేపీ చూస్తోందని మండిపడ్డారు. ప్రజల మధ్య అనవసర తగదాలను సృష్టించడానికి కుట్రలు చేస్తోందని ఆరోపించారు. మరో వైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ప్రతి విమర్శలు చేశారు. అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోల్‌కతాలో బీజేపీ 'ఛార్జ్ షీట్‌ను ఆయన విడుదల చేశారు. 15 ఏళ్ల టీఎంసీ దుష్పరిపాలన, బెంగాల్‌ను ఆ పార్టీ అవినీతిమయంగా ఎలా మార్చిందనే విషయాలను ఆ ఛార్జ్ షీట్‌లో పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా బెంగాల్‌లో అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు నడుస్తున్నాయని..శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నారు. బెంగాల్‌లో మొత్తం 294 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఆయా స్థానాలకు ఏప్రిల్ 23,24 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. మే 4న ఎన్నికల ఫలితాలు వెలవడనున్నాయి.



మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం

# అడ్డుకుంటే.. శివతాండవం!

### హెచ్చరించిన సీఎం రేవంత్ రెడ్డి

ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి భూమి పూజ

ఎనిమిది ఎకరాల్లో ₹663 కోట్లతో గుడి పనులు

100 అడుగుల శివుడి విగ్రహం ఏర్పాటుకు చర్యలు

హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి కాపాడుతాం

ఇక్కడి మురుగునీరంతా నల్గొండకే వెళ్తోంది

ఆ జిల్లా ప్రజలను రక్షించేందుకే ఈ ప్రాజెక్ట్

2

మూసీ నది ప్రక్షాళన అనివార్యమని, లేకపోతే హైదరాబాద్ మహానగరం మరో ఢిల్లీలా మారే ప్రమాదం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా ఆలయ నిర్మాణానికి సీఎం శ్రీకారం చుట్టారు. అలాగే.. చేవెళ్లలోని ఎన్కేపల్లి దగ్గర ఆధునిక గోశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా మంచిరేవుల వీరభద్రస్వామి ఆలయం వద్ద గోపూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణం భగవత్ కార్యంగా భావిస్తున్నానని అన్నారు. ముచుకుంద నదికి గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. గతంలో గోదావరి, కృష్ణా జలాలను సద్వినియోగం చేసుకోలేకపోయామని, ఇప్పుడు ఆ జలాలను ఉపయోగించుకుంటున్నామని సీఎం పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవంపై అసత్య ప్రచారాలు, పెడార్థాలు తీస్తే శివతాండవం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ కెరటం:



## అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్




హైదరాబాద్: తెలంగాణ కెరటం: మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. అంతకుముందు అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విమర్శలు గుప్పించారు. పోలీసు, ఆర్టీసీ, బీసీ సంక్షేమంపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి దగ్గరే హోం శాఖ ఉనప్పటికీ రాత్రింబవళ్లు కష్టపడే పోలీసులను అనేక ఇబ్బందులకు గురి చేస్తోందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ పోలీసులను ఎంతో గౌరవించారని.. 40, 50వేల పోలీసు ఉద్యోగాలు భర్తీ చేశారని అన్నారు. అలాగే, కొత్త కమీషనరేట్లు ఏర్పాటు చేయడంతో పాటు పోలీసులకు ఆరోగ్య భద్రత పథకాన్ని అమలు చేశారని గుర్తు చేశారు.

## పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు

(మిగతా 2లో..)

• మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం

# అడ్డుకుంటే.. శివతాండవం!

## హెచ్చరించిన సీఎం రేవంత్ రెడ్డి



• ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి భూమి పూజ
• ఎనిమిది ఎకరాల్లో ₹663 కోట్లతో గుడి పనులు
• 100 అడుగుల శివుడి విగ్రహం ఏర్పాటుకు చర్యలు
• హైదరాబాద్‌ను కాలుష్యం నుంచి కాపాడుతాం
• ఇక్కడి మురుగునీరంతా నల్గొండకే వెళ్తోంది
• ఆ జిల్లా ప్రజలను రక్షించేందుకే ఈ ప్రాజెక్ట్





**తెలంగాణ కెరటం** మూసీ నది ప్రక్షాళన అనివార్యమని, లేకపోతే హైదరాబాద్ మహానగరం మరో ఢిల్లీలా మారే ప్రమాదం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా ఆలయ నిర్మాణానికి సీఎం శ్రీకారం చుట్టారు. అలాగే..చేవెళ్లలోని ఎన్కేపల్లి దగ్గర ఆధునిక గోశాలకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా మంచిరేవుల వీరభద్ర స్వామి ఆలయం వద్ద గోపూజ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణం భగవత్ కార్యంగా భావిస్తున్నానని అన్నారు. ముచుకుంద నదికి గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. గతంలో గోదావరి, కృష్ణా జలాలను సద్వినియోగం చేసుకోలేకపోయామని, ఇప్పుడు ఆ జలాలను ఉపయోగించుకుంటున్నామని సీఎం పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవంపై అసత్య ప్రచారాలు,పెడార్థాలు తీస్తే శివతాండవం చేస్తామని హెచ్చరించారు

### నిత్యం జల ప్రవాహం ఉండేలా..

ఢిల్లీ మాదిరిగా హైదరాబాద్ కాలుష్య నగరంగా మారకూడదని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. మూసీ ప్రక్షాళన ఇప్పుడు చేసుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవన్నారు. నదులు కాలుష్యం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మత సామరస్యానికి మూసీ వేదిక కానుందని పేర్కొంటూ.. ఉప్పల్‌నాగోల్ ప్రాంతంలో అద్భుతమైన చర్చి, పురానాపూల్‌లో మసీదు నిర్మిస్తామని వెల్లడించారు. అద్భుతమైన పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మూసీని తీర్చిదిద్దుతామని, గోదావరి జలాలను మూసీకి తరలించి నిత్యం జల ప్రవాహం ఉండేలా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

### నల్లగొండ అల్లాడుతోంది..

హైదరాబాద్ కాలుష్యమంతా మూసీలో కలుస్తోందని, దీనివల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలు ఫ్లోరైడ్‌తో అల్లాడుతున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, అందుకే మూసీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని అన్నారు. కానీ, కొందరు రాజకీయ కారణాలతో పనులను అడ్డుకునేందుకు కోర్టుల్లో కేసులు వేస్తున్నారని, గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లి అడ్డుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు.

### ఆలయ నిర్మాణం ప్రత్యేకత..

చారిత్రక వీరభద్రస్వామి ఆలయ సమీపంలో ఓంకారేశ్వర ఆలయాన్ని నిర్మించనున్నారు. కర్నాటకలోని శృంగేరి శారదాపీఠం జగద్గురువుల సూచనలు, సలహాల మేరకు ఆలయ నిర్మాణ శైలిని రూపొందించారు. అత్యాధునిక హంగులతో ఆలయాన్ని నిర్మించనున్నారు. మొత్తం 8 ఎకరాల విస్తీర్ణంలో ₹663కోట్లతో ఓంకారేశ్వర స్వామి ఆలయం, ఇతర నిర్మాణాలను పూర్తి చేయనున్నారు. అలాగే 100 అడుగుల ఎత్తుతో శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఆర్‌డీసీఎల్) ప్రణాళికలు రూపొందించింది. ఆలయం వద్ద 2వేల వాహనాలకు సరిపడా పార్కింగ్ వసతి కల్పించనున్నారు. అలాగే ఓంకారేశ్వరస్వామి ఆలయ గాలిగోపురం 100 అడుగుల ఎత్తున ఉండనుంది. గాలి గోపురం నుంచి లోపలికి వెళ్లే చుట్టూ సాంస్కృతిక కార్యక్రమాలు, హోమాలు, పూజల నిర్వహణకు అవసరమైన మండపాలు ఉండేలా ప్రణాళికలు రచించారు. 207 అడుగుల పొడవైన ప్రధాన మండపాన్నీ ఏర్పాటు చేయనున్నారు. అక్కడే ఓంకారేశ్వర మందిరం ఉంటుంది. ఇక, గర్భాలయ గోపురాన్ని 14 అడుగుల పొడవు, 14 అడుగుల వెడల్పు.. 64అడుగుల ఎత్తుతో ప్రత్యేకంగా నిర్మించనున్నారు. రామప్ప, యాదగిరిగుట్ట దేవాలయాల నిర్మాణంలో వాడిన రాతినే ఇక్కడా ఉపయోగించనున్నారు.

# కొత్తకోట లక్ష్మి మరణం పట్ల ప్రగాఢ సంతాపం



తెలంగాణ కెరటం మార్చి 28 గుమ్మడి దల మండలం పటాన్ చెరువు ప్రతినిధి గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన కొత్తకోట శంకర్ గారి తల్లి లక్ష్మి గారు అనారోగ్యంతో మృతి చెందిన విషయం బాధాకరం. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్టసమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. లక్ష్మి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# ఆర్థిక సాయం అందజేసిన సీజీఆర్



తెలంగాణ కెరటం:జిన్నారం మున్సిపాలిటీ పటాన్చెరువు ప్రతినిధి జిన్నారం మున్సిపల్ కేంద్రంలో ఉద్యమకారుడు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఈదగాని మల్లేష్ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్పందించారు. వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి మంత్రి కి ఆహ్వానం



తెలంగాణ కెరటం మార్చి 28 పటాన్ చెరువు మండలం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామంలో ఈ నెల తేదీ 29-03-2026 నుండి 02-04-2026 వరకు జరగబోయే శ్రీ మహా చండీ రుద్రయాగ సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ని తెలంగాణ మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మహోత్సవంలో పాల్గొనాలని కోరుతూ పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గ్రామస్థులతో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

# గర్భిణీ స్త్రీలు శిశువుల ఆరోగ్యం సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్.





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 28): గర్భిణీ స్త్రీల శిశువుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ వైద్యశాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. గర్భాదారణ సమయంలో ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా నెలవారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోనేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన గర్భసపూర్వ మరియు గర్భస పిండ ప్రక్రియ లింగ నిర్ధారణ ఎంపిక నిషేధం చట్టం 1994 చట్టంపై అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి గర్భిణీ స్త్రీ కి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి గర్భిణీలను ముందుగానే గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు అందించాలని తెలిపారు. హై రిస్క్ గర్భిణీ స్త్రీలకు అవసరమైన లబోరేటరీ పరీక్షలు మందులు పోషకాహార సూచనలు అందించడంతోపాటు వారి వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. మాతృ మరణాలు శిశు మరణాలను తగ్గించడంలో ముందస్తు జాగ్రత్తలు అత్యంత కీలకమని పేర్కొన్నారు గ్రామస్థాయిలో పనిచేసే (ఏఎన్ఎంలు) గర్భిణీ స్త్రీలతో నిరంతరం సంబంధం కొనసాగిస్తూ అవసరమైన సమయంలో ఆస్పత్రులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు ప్రతినెల ఆరోగ్య పరీక్షలకు హాజరవుతున్నారా లేదా అన్న విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రత్యేకంగా గర్భధారణ సమయంలో లింగ నిర్ధారణ పరీక్షలు అక్రమ అబార్షన్లు నిర్వహించడం చట్ట వ్యతిరేకమని హెచ్చరిస్తూ జిల్లాలోని స్కానింగ్ సెంటర్ల మరియు ప్రైవేటు ఆసుపత్రులపై నిఘా ఉంచాలని అలాంటి అక్రమ చర్యలు చేపట్టినట్లు సమాచారం అందితే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో బాలికల నిష్పత్తి తగ్గుతున్న విషయంపై ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రస్తుతం వెయ్యి మంది బాలురకు 894 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. ఈ పరిస్థితి కొనసాగితే సమాజానికి నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసే ఆడబిడ్డల సంరక్షణకు కృషి చేయాలని మాతృ శిశు మరణాలు తగ్గించేందుకు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవికుమార్,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ తార సింగ్, భీమ్లా నాయక్, ప్రోగ్రాం అధికారులు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అధికారులకు సూచించారు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి మార్చి 28 శనివారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా పర్యటించి పరీక్ష నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో డ్యూటీ రిజిస్టర్, ప్రశ్నపత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం అదేవిధంగా మెడికల్ సిబ్బంది గురించి ఆరా తీసి అక్కడ ఉన్న మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో మంచినీటి సదుపాయంతో పాటు మందులను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాధికారి రేణుకా దేవి, చీఫ్ సూపరింటెండెంట్ రాజు, సిట్టింగ్ స్క్వాడ్ సుశీల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# మాటల్లోనే.. సీజ్ ఫైర్!

## కొనసాగుతున్న దాడులు



• అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో 36మంది ఇరానీయన్లు మృతి
• ప్రతికారంగా సౌదీ అరేబియా ఎయిర్ పోర్టుపై బాంబుల వర్షం
• భారీగా ఆస్తి నష్టం.. అమెరికా ఆయిల్ రవాణా విమానం ధ్వంసం
• 10 మంది అమెరికన్ సైనికులకు గాయాలు

**తెలంగాణ కెరటం:** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడులతో పశ్చిమాసియా అగ్నిగుండంలా మారుతోంది. ఇప్పటికే ఈ ప్రాంతంలో 29 రోజులుగా నరమేధం కొనసాగుతున్నది.. ఒకరిపై ఒకరు పట్టు సాధించాలని అత్యాధునిక ఆయుధ సంపత్తితో పోరు కొనసాగిస్తున్నారు.. ఒక వైపు శాంతి మంత్రం పటిస్తున్నా... దాడులు మాత్రం ఆగడం లేదు.. తాజాగా ఆమెరికా, ఇజ్రాయెల్ లో ఇరాన్ ఆర్మీ క్యాంప్ లపై జరిపిన దాడులలో 36 మంది ఇరానియన్లు మరణించారు.. దీంతో ఇప్పటి వరకు ఇరాన్ లో మరణించిన వారి సంఖ్య 2144 కి చేరింది.. అలాగే వేల సంఖ్యలో గాయపడ్డారు.

### తిరగబడ్డ ఇరాన్ - సౌదీపై నిప్పుల వర్షం

తమపై జరిగిన దాడికి ప్రతికారంగా ఇరాన్ సౌదీ అరేబియాలోని అమెరికా సైనిక స్థావరంపై పణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ దాడిలో అమెరికాకు చెందిన భారీ యుద్ధ విమానాలు ధ్వంసం కావడమే కాకుండా, పలుపురు సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. ఇరాన్ తన క్షిపణులు , మానవరహిత డ్రోన్లతో సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్ పై మెరుపు దాడి చేసింది. ఈ దాడిలో కనీసం 10 మంది అమెరికా సైనికులు గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. అమెరికాకు చెందిన అత్యంత కీలకమైన ఇంధనం నింపే విమానాలు ఈ దాడిలో భారీగా దెబ్బతిన్నాయి. దీనికి సంబంధించిన శాటిలైట్ ఫోటోలు ఇప్పుడు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.

### అమెరికా సైనికుడు మృతి

ఈ యుద్ధంలో అమెరికా తన సైనికులను కోల్పోతోంది. మార్చి 1వ తేదీన జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడిన ఆర్మీ సార్జెంట్ బెంజమిన్ ఎన్. పెన్నింగ్టన్ (26) చికిత్స పొందుతూ మరణించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ధృవీకరించింది. తాజా ఘర్షణల్లో ఇప్పటివరకు దాదాపు 13 మంది అమెరికా సైనికులు ప్రాణాలు కోల్పోగా, 300 మందికి పైగా గాయపడ్డారు. గాయపడిన వారిలో చాలామంది తిరిగి విధుల్లో చేరినప్పటికీ, 30 మంది పరిస్థితి ఇంకా ఆందోళనకరంగానే ఉందని సైనిక వర్గాలు చెబుతున్నాయి.

### ఇరాన్ అంతం ఖాయమన్న ట్రంప్

ఇరాన్ దాడులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. ఇరాన్ తన పరిధి దాటుతోందని, ఆ దేశం పూర్తిగా ధ్వంసం అయిపోయిందని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. రక్షణ కార్యదర్శి పీట్ హెగ్‌సెత్ కూడా మాట్లాడుతూ.. చరిత్రలో ఇంత త్వరగా ఏ దేశ సైన్యాన్ని అచేతనం చేయలేదని, ఇరాన్ కు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అగ్రరాజ్యం తన సైనిక బలాన్ని ప్రయోగించి ఇరాన్‌ను నామరూపాలు లేకుండా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది ఇలా ఉంటే ఇరాన్ పదేపదే ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్ ను లక్ష్యంగా చేసుకోవడం వెనుక పెద్ద వ్యూహమే ఉంది. పశ్చిమాసియాలో అమెరికా ప్రాబల్యాన్ని తగ్గించడమే ఇరాన్ లక్ష్యంగా కనిపిస్తోంది.



# నేషనల్ లోక్,అదాలత్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రిన్సిపల్ సెషన్ జడ్జ్ చంద్ర కిషోర్,ఎస్పీ స్నేహా మెహ్రా

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి మార్చి 28 జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు సముదాయంలో నేషనల్ లోక్. అదాలత్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రిన్సిపల్ ఢ సెషన్ జడ్జ్ . చంద్ర కిషోర్ ముఖ్య అతిథిగా, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, గౌరవ అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి జడ్జ్ మాట్లాడుతూ, లోక్ అదాలత్ ద్వారా వివాదాలను త్వరితగతిన, సౌహార్ధపూర్వకంగా పరిష్కరించుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. కోర్టులలో పెండింగ్‌లో ఉన్న కేసులను తగ్గించడంలో లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే చిన్న చిన్న వివాదాలను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవడం వల్ల సమయం, ఖర్చు రెండూ ఆదా అవుతాయని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ న్యాయవ్యవస్థకు సహకరిస్తుందని తెలిపారు. లోక్ అదాలత్ వంటి వేదికలు ప్రజలకు న్యాయం త్వరగా అందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజలు చట్టపరమైన సమస్యలను సత్వరంగా పరిష్కరించుకోవడానికి ముందుకు రావాలని, పోలీస్ మరియు న్యాయ వ్యవస్థపై విశ్వాసం




ఉంచాలని కోరారు. ముఖ్యంగా రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, రోడ్డు ప్రమాద భీమా కేసులు మరియు సివిల్ వివాదాలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించు కోవడం వల్ల ఇరు వర్గాల మధ్య సత్సంబంధాలు నెలకొంటాయని ఎస్పీ వివరించారు. కోర్టుల చుట్టూ తిరిగే శ్రమ తగ్గడమే కాకుండా, పోలీసు స్టేషన్లలో నమోదైన కేసులను సామరస్యంగా ముగించుకోవడానికి ఇదొక సువర్ణావకాశమని ఆమె తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులు లోక్ అదాలత్ విజయవంతం కోసం చురుగ్గా పని చేస్తున్నారని తెలిపినారు. అనంతరం ముఖ్య అతిధిలు మెడియోషన్ పైన ప్రజలకు అవగాహన కల్పించడానికి కాక్షిదారులతో కలసి లఘు చిత్రాన్ని విక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ ఎం. వెంకటేశం, జూనియర్ సివిల్ జడ్జ్ శాంతి లత, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ వైష్ణవి సభపతి, డీఎస్పీ జానయ్య, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ద్వితీయ శ్రేణి మేజిస్ట్రేట్ నర్సింహులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ శాఖ అధికారులు, న్యాయవాదులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన పోలీసు భద్రత మధ్య పదవ తరగతి పరీక్షలు

## –పరీక్షా కేంద్రాలను స్వయంగా పరిశీలించిన – జిల్లా ఎస్పీ శ్రీ యం రాజేష్ చంద్ర, ఐపీఎస్





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28: పదవ తరగతి వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో, కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హై స్కూల్ మరియు జీవధాన్ హై స్కూల్ పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీ యం రాజేష్ చంద్ర, ఐపీఎస్ స్వయంగా సందర్శించి, అక్కడి ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తును ఎస్పీ గారు తనిఖీ చేసి, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా కొనసాగుతున్నట్లు నిర్ధారించుకొని, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 దీఎన్ఎస్ సెక్షన్ కచ్చితంగా అమల్లో ఉండేలా చూడాలని, అనవసరంగా గుమిగూడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల భద్రతకు ఎటువంటి విఘాతం కలగకుండా ప్రతి కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రత కొనసాగించాలని స్పష్టం చేశారు. అలాగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణతో పాటు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ ఎస్‌హెచ్ఓ నరహరి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గుడ్డును తూకం వేసి బరువును పరిశీలిస్తున్న -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28:. మద్నూర్ లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్‌లోని స్టోర్ రూమ్‌ను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ముఖ్యంగా గుడ్ల పరిమాణం, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, స్వయంగా గుడ్లను తూకం వేసి వాటి బరువును పరిశీలించారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా గుడ్ల బరువు ఉందో లేదో తనిఖీ చేస్తూ, తక్కువ బరువుతో సరఫరా అవుతున్నాయా అన్న అంశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తక్కువ బరువుతో గుడ్లు సరఫరా అయితే సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, సరఫరాలో నాణ్యత లోపాలు ఉంటే గుత్తేదారుల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం. విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారికి అందుతున్న ఆహారం, వసతులపై ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, విద్యార్థులకు పోషకాహారం అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. స్కూల్ లో శుభ్రత, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని హెచ్చరించారు. కలెక్టర్ వెంట డి ఈ ఓ రాజు, డి సి ఓ రామ్మోహన్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

# అగ్నివీర్ గా చేరుటకు పురుష అభ్యర్థుల నుండి 2027 సవత్సరమునకు గాను దరఖాస్తులు

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28: యువజన సర్వీసుల శాఖ ఆదేశాములతో జిల్లా కలెక్టర్ గారి అనుమతితో భారత ప్రభుత్వం, అగ్నిపథ్ పతకంలో భాగంగా భారత సైనిక విభాగంలో అగ్నివీర్ గా చేరుటకు పురుష అభ్యర్థుల నుండి 2027 సవత్సరమునకు గాను దరఖాస్తులను కోరుచున్నారు. అర్హతలు: వివాహం కాని పురుష అభ్యర్థులకు మాత్రమె. మరియు 8వ తరగతి ఆ పైన చదివిన వారు, 01.07.2005 నుండి 01.07.2009 మధ్యలో జన్మించిన వారై వుండాలి. కావున ఆసక్తి అర్హత కలిగిన కామారెడ్డి జిల్లాలోని యువకులు 01.04.2026 తేది లోపు (www.joinindianarmy.nic.in ) web portal ద్వారా వివరములను తెలుసుకొని దరఖాస్తు చేసుకోవలసినదిగా కోరడమైనది.

(రంగ వెంకటేశ్వర్ గౌడ్) జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కామారెడ్డి జిల్లా.



# మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ రజిని ఆత్మహత్యయత్నం కి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

**నాగర్ కర్నూల్ జిల్లా ఎన్ హెచ్ ఎం జేఏసీ కమిటీ సభ్యులు డాక్టర్.బాలకృష్ణ,**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 28): వైద్య, ఆరోగ్య శాఖలో మెదక్ జిల్లా వెల్దుర్తి పీహెచ్సి నందు విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ రజిని అధికారుల ఒత్తిడి మరియు పనిభారాన్ని తట్టుకోలేక నిన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ లో అందుబాటులో ఉన్న షుగర్ మాత్రలు అధిక మోతాదులో వేసుకొని ఆత్మహత్యనికి పాల్పడింది. ఈ ఘటనపై నాగర్ కర్నూల్ జిల్లా ఎన్ హెచ్ ఎం జేఏసీ స్పందిస్తూ రజిని ఆత్మహత్యాయత్నానికి కారకులైన మెడికల్ ఆఫీసర్ మరియు సంబంధిత అధికారులపైఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై అధిక పని భారం మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వేతనాలు సరైన సమయానికి అందక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఉద్యోగులను అధికారులు మోపుతున్న పని భారంతో మరింత మానసిక వేదనకు గురి అయ్యి ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని. ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులంతా ఐక్యంగా ఎన్ హెచ్ ఎం జేఏసీ తోఉంటూ ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు సమర్థవంతంగా ఎదుర్కొని ఉద్యోగులకు బాసటగా నిలవాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎన్ హెచ్ ఎం జేఏసీ కో- ఆర్డినేటర్ ఎ. ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు.

# గుడిసె కోల్పోయిన బాధ కుటుంబానికి కౌన్సిలర్ భరోసా



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 28): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో స్థానిక సాయి నగర్ కాలనీలో శుక్రవారం ప్రమాదవశాత్తు గుడిసె కాలిపోయి సర్వం కోల్పోయిన శాంతమ్మ రాములు కుటుంబాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సూచనల మేరకు కాలనీ కౌన్సిలర్ నిర్మల బాలరాజు పరామర్శించి శనివారం బాధ్యత బాధిత కుటుంబానికి తక్షణ సహాయం కింద 30 బస్తాల సిమెంటు, నిత్యవసరాల సరుకులు, 50 కిలోల బియ్యం అందజేశారు. సిలిండర్ పేలడంతో గ్యాస్ ఏజెన్సీ నుంచి ఇన్సూరెన్స్ అందజేయాలని వారు కోరారు.

# సలేశ్వరం జాతర ట్రైన్ కింగ్ మ్యాప్ విడుదల




తెలంగాణ కెరటం (మార్చి 28): నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ మున్ననూరు రేంజ్ పరిధిలో ప్రసిద్ధ సలేశ్వరం జాతరకు సంబంధించిన ట్రాకింగ్ మ్యాప్ విడుదలైంది మన్ననూరు గ్రామం నుంచి ప్రారంభమయ్యే ఈ ట్రేక్ ఫరహాబాద్ గేట్ దరియాల జంక్షన్, పుల్లయపల్లి బేస్ క్యాంప్, రాంపూర్ చెంచు పెంట, మార్గంగా సలేశ్వరం దేవాలయానికి చేరుతుంది. అడవి మధ్యలో సుమారు నాలుగు కిలోమీటర్ల పాటు నడక ఉండే ఈ ట్రాక్ లో ప్రకృతి సోయగాలు జలపాతాలు ప్రత్యేక ఆకర్షణీయంగా వస్తాయని తెలిపారు.

# వివిధ గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్



తెలంగాణ కెరటం మార్చి 28 అమీన్ పూర్ మున్సిపాలిటీ పటాన్చెరువు ప్రతినిధి పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని వడక్‌పల్లి గ్రామ సర్పంచ్ ఈగ మల్లేష్ గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ గారు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొని వారి నూతన గృహం సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో వారి సమస్యలు, అభివృద్ధి విషయాలపై చర్చించి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అలాగే ఐలాపూర్ రోడ్ నం.3లో నాగరాజు గారి గృహ ప్రవేశ కార్యక్రమంలో కూడా పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్త ఇంట్లో ఆనందం, ఐశ్వర్యం నెలకొని కుటుంబం సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28: శనివారం మద్నూర్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్ష వ్రాస్తున్న విద్యార్ధుల హాజరు శాతం, సౌకర్యాల పై విద్యా శాఖ అధికారి రాజు ను అడిగి తెలుసుకొని, పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను పరిశీలించి విద్యార్ధుల ఆరోగ్య , భద్రత దృష్ట్యా వైద్య సిబ్బంది, అవసరమైన మెడిషన్ ను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## వడగండ్ల వానతో పంటలకు భారీ నష్టం రైతులకు భరోసా ఇచ్చిన -ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28: కామారెడ్డి నియోజకవర్గంలోని భిక్కనూర్ మండలం పెద్ద మల్లారెడ్డి, కంచర్ల గ్రామాలలో ఇటీవల కురిసిన వడగండ్ల వాన కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. ముఖ్యంగా పెద్ద మల్లారెడ్డి చెరువు కింద సుమారు ఒక వెయ్యి ఎకరాల్లో సాగు చేసిన వరి పంట పూర్తిగా (100%) నష్టపోగా, మామిడి, మొక్కజొన్న, కూరగాయల పంటలకు కూడా భారీ నష్టం వాటిల్లింది.ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ వెంటనే స్పందించి నష్టపోయిన గ్రామాల్లో పర్యటించారు. పంటలు పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బాధిత రైతులను పరామర్శిస్తూ ధైర్యం చెప్పి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.అనంతరం సంబంధిత వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో సమావేశమై వెంటనే పంట నష్టం సర్వే చేపట్టి సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.నివేదిక అందిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి నష్టపోయిన రైతులకు తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని తెలిపారు. రైతుల కష్టాన్ని ప్రభుత్వం గుర్తించి వారికి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,రైతులు ఎదుర్కొంటున్న ఈ కష్టకాలంలో ప్రభుత్వం వారి వెంటే ఉంటుంది. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా నేను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. నష్టపోయిన ప్రతి ఎకరాకు సరైన పరిహారం అందేలా కృషి చేస్తాను అని అన్నారు. రైతులకు అండగా నిలుస్తూ, నష్టపరిహారం త్వరగా అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రటరీ ఇంద్రకరణ్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, మండల అధ్యక్షులు సుతారి రమేష్, భీమ్ రెడ్డి, అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, డిసిసి ఉపాధ్యక్షులు గంపప్రసాద్, ఐరేని సందీప్, దేవరాజు గౌడ్, గాల్ రెడ్డి,ఇంద్రసేనారెడ్డి, మహమ్మద్ సలీం,, భూమా గౌడ్, మహేష్, రాజబాబు గౌడ్ ,లింగ రెడ్డి,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఎల్పిజి గ్యాస్, పెట్రోలియం, డిజిల్ ఉత్పత్తులకు కొరత లేదు

**అక్రమంగా ఎల్పీజీ గ్యాస్ వినియోగిస్తున్న వారిపై చర్యలు**
**జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి**

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 28 : జిల్లాలో ఎల్పిజి గ్యాస్, పెట్రోలియం, డిజిల్ ఉత్పత్తులకు ఎటువంటి కొరత లేదని జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సరఫరా వ్యవస్థ సాధారణంగా పనిచేస్తోందని, నిరంతర సరఫరా కోసం అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో మొత్తం ఎల్పిజి కనెక్షన్లు 3,44,088 గాను, రోజు వారి బుకింగ్ 04135 సిలిండర్లు గాను, సరిపడా గ్యాస్ డెలివరీ చేయబడుతుందని, ఎల్పిజి కొరత గూర్చి ఎలాంటి ఆందోలన చెందవద్దన్నారు. అన్ని గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ పంపులలో పెట్రోలియం ఉత్పత్తులు జిల్లాకు సరిపడా ఉన్నాయని తెలిపారు. సమచారము, సమస్యల విచారణ కోసము, టోల్ ఫ్రీ నెంబర్ 8886808092 కు ఫోన్ చేసి వినియోగదారులు తమ బుకింగ్ స్థితిని ఆన్లైన్‌లో లేదా ఎల్పిజి యాప్ ద్వారా తనిఖీ చేయవచ్చన్నారు. సోషల్ మీడియాలో వచ్చినటువంటి ఎల్పిజి గ్యాస్, పెట్రోలియం, డిజిల్ కొరత వదంతులను నమ్మవద్దని, గృహ వినియోగాలకి వాడె (డొమెస్టిక్) సిలిండర్లను అక్రమంగా వినియోగిస్తున్న 52 వ్యక్తులపై 6-ఏ కేసులు నమోదు చేసి అట్టి సిలిండర్లను జప్తు చేశామన్నారు. పౌరసరఫరాల శాఖ, పోలీసు శాఖల సమన్వయంతో అక్రమంగా గ్యాస్ వినియోగిస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, పెట్రోల్ బంకులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

## వికారాబాద్ జిల్లాలో టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు: అక్రమ డీజిల్, గ్యాస్ సిలిండర్లు మరియు ఎర్రమట్టి సీజ్




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి మార్చి 28 జిల్లాలో అక్రమ వ్యాపారాలు మరియు రవాణాపై ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్కే అన్వర్ పాషా ఆద్వర్యం లో టాస్క్ ఫోర్స్ అధికారులు జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా కర్ణాటక నుండి హైదరాబాద్‌కు అక్రమంగా డీజిల్ తరలిస్తున్న ట్యాంకర్‌ను అధికారులు పట్టుకున్నారు. మియాపూర్ నివాసి గోల్కొండ రాజుకు చెందిన ఈ ట్యాంకర్‌ను డ్రైవర్లు గౌనెల్ల కిరణ్, అనిగెల అనిల్ నడుపుతుండగా స్వాధీనం చేసుకుని, చెన్ గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే, మన్నెగూడ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా ఎర్రమట్టిని రవాణా చేస్తున్న టిప్పర్‌ను టాస్క్ ఫోర్స్ బృందం పట్టుకుంది. విజేందర్ రెడ్డికి చెందిన ఈ వాహనాన్ని జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన ఉపేందర్ మెహతా నడుపుతుండగా గుర్తించి, వాహనాన్ని స్వాధీనం చేసుకుని చెంగోమల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది. మరొక ఘటనలో, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తపల్లి రామకృష్ణ రెడ్డి తన నివాసంలో అక్రమంగా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచారన్న పక్కా సమాచారంతో అధికారులు దాడి చేశారు. ఈ తనిఖీల్లో 4 నిండుగా ఉన్న డొమెస్టిక్ సిలిండర్లు, 14 ఖాళీ సిలిండర్లు మరియు 6 కమర్షియల్ సిలిండర్లను (మొత్తం 24) గుర్తించి సీజ్ చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లాలో ఎలాంటి అక్రమ రవాణా లేదా నిల్వలు చేపట్టినా కఠిన చర్యలు తప్పవని టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# పటిష్టంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు

# ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనాలి

**ధాన్యం కొనుగోలులో రైతులు దళారులను ఆశ్రయించ వద్దు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





తెలంగాణ కెరటం:యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారుల ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సివిల్ సప్లై, వ్యవసాయ, పోలీస్, గ్రామీణ అభివృద్ధి, రెవెన్యూ, రవాణా, రైస్ మిల్లర్ అసోసియేషన్ యాజమాన్యాలతో యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు లో రైతులు దళారులను ఆశ్రయించవద్దన్నారు. ప్రభుత్వశీ ఒక క్వింటాల్ ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389 ,సాధారణ రకానికి 2,369 గా నిర్ణయించిందన్నారు. ఏప్రిల్ 1 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ప్రారంభించాలని పిలుపునిచ్చారు. యాసంగి సీజన్ కు 4’45’466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడానికి లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా 413 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అందులో ఐకెపి 154, పిఎసిఎస్ 224, డీసీఎంఎస్ 9, ఎఫ్ పి ఓ 26 , మొత్తం 413 కేంద్రాలు ప్రారంభం కానున్నాయి అన్నారు.రైతుల వద్ద ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటామన్నారు. ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. వడగండ్లు, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సరైన తేమశాతాన్ని నమోదు చేసి, ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉన్నాయని, ప్యాడి క్లీనలలో సమస్యల తలెత్తితే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ ఆర్డిఓ రమాదేవి, గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి... దేవ్ కుమార్.. జిల్లా సివిల్ సప్లై అధికారి. నిత్యానంద్ , సివిల్ సప్లై మేనేజర్. జగదీష్. ట్రాన్స్పోర్ట్ అధికారినీ.. శ్రీలేఖ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సర్పంచుల శిక్షణ





తెలంగాణ కెరటం: **మార్చి 28** చౌటకూర్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులకు గత ఐదు రోజులుగా కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని మహిళా ప్రాంగణంలో నిర్వహించిన శిక్షణకు మండలంలోని 15 మంది సర్పంచులు హాజరయ్యారు. ఈ శిక్షణలో పాల్గొన్న సర్పంచులకు పంచాయతీ పరిపాలన, గ్రామాలాభివృ ద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాలాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడం, గ్రామ సభల నిర్వహణ, పంచాయతీ నిధుల వినియోగం, పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారులు వివరించారు. అదేవిధంగా స్వచ్ఛ గ్రామాల నిర్మాణం, తాగునీటి నిర్వహణ, పారిశుధ్యం, హరితహారం, సంక్షేమ పథకాల అమలు విధానాలు వంటి విషయాలపై సర్పంచులకు మార్గదర్శకాలు వివరించారని సర్పంచులు పార్కల రాంరెడ్డి, చిన్నరోళ్లపాటి అనసూయరాజశేఖర్, నందింకటి రామచంద్రారెడ్డి, జైపాల్నాయక్, గొల్ల మల్లేశంలు తెలిపారు. గ్రామాభివృద్ధిలో సర్పచుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు చేరువగా ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. ఈ శిక్షణ ముగింపు రోజున సర్పంచులకు సర్టిఫికెట్లను అందజేశారు.

## రోడ్ల పై పెండింగ్ పనులు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





తెలంగాణ కెరటం:**మెదక్ ప్రతినిధి** ..రోడ్ల పై పెండింగ్ పనులు పూర్తి చేసి రోడ్డు ప్రమాదాలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ, మత్తు పదార్థాల నిర్మూలనపై సమావేశ నిర్వహించారు .. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్క వాహనదారుడు సకాలంలో క్షేమంగా ఇంటికి చేరాలన్నారు.రోడ్ల పై పెండింగ్ లో ఉన్న సి సి కెమెరాలు సిగ్నల్స్ విద్యుత్ దీపాలు సైన్ బోర్డులు, గుంతలు పూడ్చి పెండింగ్ పనులు లేకుండా చూడాలన్నారు.విద్యాసంస్థల్లో, కళాశాలలో రోడ్డు భద్రత నియమాల గూర్చి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా ద్విచక్ర వాహనదారులకు జరుగుతున్నందున వాహన దారులు నియమాలు పాటించడం, హెల్మెట్ ధరించడం, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం, రోడ్ల పై ఉన్న వివిధ సిగ్నల్, మార్కింగ్ గురించి తెలుసుకొని జాగ్రత్తగా ప్రయాణం చేయాలని సూచించారు. మత్తు పదార్థాలపై నిఘా పెంచాలన్నారు. మత్తుకు అలవాటు పడి యువకులు భవిష్యత్తు కోల్పోకుండా చూడాలన్నారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలు నివారించవచ్చని, విద్యాలయాల్లో,మెడికల్ షాపుల్లో, పరిశ్రమలలో నిరతరం మత్తు పదార్థాలపై నిఘా పెట్టామన్నారు. మత్తు తో జీవితాలు చిత్తు అయిపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా వైద్య అధికారి శ్రీరామ్, డి ఎస్పీ లు, మున్సిపల్ కమిషనర్లు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిదల15వ వార్డులో వీధిదీపాల సమస్యకు పరిష్కారం



**గుమ్మడిదల,**తెలంగాణ కెరటం:గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో ఎదుర్కొంటున్న వీధిదీపాల సమస్యను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.సుమారు 12 స్తంభాలకు కొత్తగా వీధి లైట్లు అమర్చేందుకు ఈరోజు వైర్లు బిగించే పనులు చేపట్టారు.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ సిహెచ్ కుమార్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ ప్రమీల సమక్షంలో నిర్వహించారు. పనులను వారు దగ్గరుండి సమీక్షిస్తూ, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ రవీందర్, కౌన్సిలర్లు కత్తుల రమేష్, సురభి కుమార్ గౌడ్, శ్రీ చూర్ణం చక్రపాణి నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి సరెడ్డి గారి వెంకట్రాంరెడ్డి, శంకర్, ఆంజనేయులు ఫయాజ్ కాలనీవాసులు పాల్గొన్నారు.


# ధర్మోరా గ్రామంలో పశువులకు గాలి కుంటూ నివారణ టీకాలు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 28 : నిజామాబాద్ జిల్లామోర్తాడ్ మండలం ధర్మోరా గ్రామంలో పశు సంవర్ధన శాఖ ఆధ్వర్యంలో శనివారం రోజు 50 పశువులకు (12 గోవులకు, 38 గేదెలకు) ఉచిత గాలికుంటూ నివారణ టీకాలు పంపిణీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్ణాల మానస లక్ష్మణ్, మరియు పాడి రైతులు మండల నరేందర్, పత్రీ సాయిరాం , సురేష్, ఆదేపు రాజేశ్వర్, మోహన్, అప్క గంగారం మరియు మోర్తాడ్ పశు వైద్య అధికారి డా. గౌతమ్ రాజు, సిబ్బంది ప్రభాకర్ పాల్గొన్నారు.

# కళాకారులు దేవుని రూపాలు -మంజుల పత్తిపాటి





తెలంగాణ కెరటం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మార్చి 28: కళాకారుడి కష్టాలు కనుమరుగవుతున్న వేళ...వేదికలు మూతపడితే వాళ్ల ఊపిరి కూడా ఆగిపోతుంది; చప్పట్లు లేకపోతే మనసే మౌనమైపోతుంది... కలలతో వచ్చిన వారు కాలంతో పోరాడుతున్నారు; కళను నమ్ముకున్న వారు జీవితాన్ని మోస్తున్నారు... ఒకప్పుడు వెలుగుల మధ్య వెలిగిన ఆ ముఖాలు--- ఇప్పుడు గుర్తుల కోసం గడపలు తడుతున్నాయి... పాట పాడిన గొంతులు పని కోసం తలవంచుతున్నాయి; నాట్యం చేసిన పాదాలు నడవడానికి కూడా అలసిపోతున్నాయి... ఇది వారి తప్పు కాదు, ఇది కాలం మార్పు మాత్రమే; కాని కళను మర్చిపోవడం మన తప్పే కదా... అందుకే--- రండి... కళాకారుడిని కాపాడుకుందాం, రండి... కళను నిలబెట్టుకుందాం; ఒక చప్పటి ఇచ్చినా ఒక జీవితం నిలుస్తుంది... ఒక చూపు చూసినా ఒక ఆశ పుడుతుంది; మన మద్దతు ఉంటేనే వారి కళ బతుకుతుంది... కనుమరుగవుతున్న ఈ వెలుగును మళ్లీ వెలిగిద్దాం మనం; కళాకారుడి జీవితం మళ్లీ రంగస్థలం పై మెరవాలి వారి కళ్లలో ఆనందం చూడాలని కోరుకుంటూ రచన: మంజుల పత్తిపాటి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, చరవాణి 9347042218 యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రం.

# ఏప్రిల్ 2 నుంచి జరిగే గ్రామసభలను విజయవంతం చేయాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 28): నాగర్ కర్నూలు జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక 99 రోజుల కార్యాచరణ సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ అమరేందర్ తో కలిసి ఈ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 2వ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు మున్సిపల్ పట్టణాల్లో వార్డు సభలను తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. జరయ్యే ప్రజలకు తాగునీటి సదుపాయాలు కల్పించడంతోపాటు షామియానాలో ఏర్పాటు చేయాలని సూచించారు. సభలు ఉదయం 8 గంటలకు ప్రారంభం కావాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను గ్రామ, వార్డు స్థాయి లో ప్రజలకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించి గర్భిణీలు, చిన్నారులకు, వైద్య పరీక్షలు చేయాలని సూచించారు విద్యాశాఖ, వ్యవసాయ శాఖల, కార్యక్రమాలను కూడా సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ సభలకు హాజరై స్థానిక సంస్థల పరిష్కారంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడి బురుజుల స్థలాల రక్షణకు అఖిలపక్షాల పిలుపు

**మార్చి 30,న భారీ జన సమీకరణకు తరలి రావాలి**



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 28 : కోరుట్ల పట్టణంలోని గడి బురుజుల స్థలాల రక్షణకు మార్చి 30,న చేపట్టిన భారీ జన సమీకరణకు తరలి రావాలని అఖిలపక్షాలు పిలుపునిచ్చాయి. స్థానిక సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయ భవనంలో శనివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. పట్టణంలో ఉన్న పురాతన గడి బురుజుల భూముల పరిరక్షణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. కొందరు వ్యక్తులు గడి బురుజుల స్థలాల వద్ద మున్సిపల్ ద్వారా అనుమతులు పొందినట్లు సమాచారం ఉండటంతో, ప్రజల పక్షాన అఖిలపక్ష కమిటీ ఈ అంశాన్ని గంభీరంగా పరిశీలించింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ..కోరుట్ల పట్టణంలోని గడి బురుజుల స్థలాలు గ్రామకంఠ స్థలంగా ఉన్న సుమారు 03 ఎకరాలు 21 గుంటల భూమి అక్రమ కబ్జాకు గురవుతున్నదని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ భూమిని రక్షించడం కోరుట్ల ప్రజల బాధ్యత అని స్పష్టం చేశారు. తదుపరి కార్యాచరణలో భాగంగా,మార్చి 30 సోమవారం రోజున గడి బురుజుల వద్ద అఖిలపక్షాల ఆధ్వర్యంలో భారీ స్థాయిలో జన సమీకరణ కార్యక్రమం నిర్వహించి, భూముల పరిరక్షణ కోసం ఉద్యమాన్ని మరింత బలపరచాలని, అవసరమైతే చట్టబద్ధంగా కోర్టులో కేసులు వేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల పట్టణ ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అఖిలపక్ష నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.శంకర్, న్యూ డెమోక్రసీ నేత చింత భూమేశ్వర్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్, సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి.ముజాహిద్, ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎం.డి.రఫీ, ధర్మ సమాజ్ పార్టీ నాయకుడు బొబ్బిలి కిషోర్, తెలుగుదేశం పార్టీ కోరుట్ల నియోజకవర్గం నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస్ బాబు, సీనియర్ నాయకుడు పోతని సత్యం, మాస్తిన్ సంఘ సభ్యుడు గుత్తుల గంగ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి నైపుణ్య అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం కల్పిస్తుంది జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 28 : వృత్తి నైపుణ్య అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం కల్పిస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల అడ్వాన్సుడ్ టెక్నికల్ సెంటర్ ఏటిసి కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో విద్యార్థుల నైపుణ్య శిక్షణలో భాగంగా చెక్కపై రూపొందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చిత్రాన్ని జగిత్యాల ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వర్ రెడ్డి, సిబ్బంది మౌనిక, తదితరులు.శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్యం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నియోజకవర్గాల్లో నూతనంగా 35 కోట్ల చొప్పున ఐటిఐలను అప్గ్రేడ్ చేసి 65 ఏటీసీ కేంద్రాలను యువతకు స్కిల్ డెవలప్మెంట్ కోసం స్కిల్ కోర్సులను అందించి ఉపాధి అవకాశాలను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇటీవల జగిత్యాలలో ఏటీసీ కేంద్రాన్ని మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించడం జరిగింది అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 15 రోజుల కాల వ్యవధితో ఆరు బ్యాచ్ లను సర్టిఫికెట్ కోర్సులు ఏటీసీ అందజేస్తుందని, యువత ఇట్టి అవకాశాలను ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థులకు రహదారి ఇబ్బందులు లేకుండా మంత్రి శ్రీధర్ బాబు చొరవతో 70 లక్షలతో సీసీ రోడ్డు సైతం వేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్కు ఎల్లారెడ్డి, ముప్పాళ్ళ రామచంద్రరావు, గట్టు సతీష్, సమీండ్ల శ్రీనివాస్, సురేందర్రావు, తిరుమలయ్య, శ్రీనివాస్, మల్లయ్య, కొలగని సత్యం, శరత్ రావు, భూమయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాస్మోటాలాజీ కోర్సు సర్టిఫికెట్ అందజేత



తెలంగాణ కెరటం, మార్చి 28,మందమర్రి టౌన్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ అండర్ ఎస్ సి సి ఎల్ – సి ఎస్ ఆర్ మందమర్రి ఏరియా రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎంటర్ప్రినర్షిప్ (ఆర్ డి ఎస్ డి ఇ), హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ, మందమర్రి ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ , ముఖ్య అతిథులుగా హాజరై 31 మంది అభ్యర్థులకు కాస్మోటాలజీ కోర్సును పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి సర్టిఫికెట్లను అందచేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ మాట్లాడుతూ కాస్మోటాలజి కోర్సును పూర్తి చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అని వారు అన్నారు, గౌరవ ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి, సింగరేణి సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, సూచనలమేరకు స్థానికంగా ఉండే నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చే దిశగా సింగరేణి కాలరీస్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ఒక సామాజిక బాధ్యతగా ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉందని వారు అన్నారు. కావున స్థానికంగా ఉండేటువంటి నిరుద్యోగ యువత ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా శ్రీవాణి రాధాకృష్ణ మాట్లాడుతూ, ఈ యొక్క కోర్సును ఉపయోగించుకొని ప్రతి ఒక్కరు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని, తద్వారా ఆర్థికంగా ఎదగడానికి మార్గన్వేషణ చేయాలని అన్నారు. మందమర్రి ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సింగరేణి సంస్థ సి ఎస్ ఆర్ నిధుల ద్వారా అందిస్తున్న వృత్తి విద్యా కోర్సులను నేర్చుకొని, ఆర్థికంగా ఎదగాలని, మనతోపాటు మన తోటి వారి ఎదుగుదలకు సహకరించాలని వారు అన్నారు. తదనంతరం విజయవంతంగా కోర్సు పూర్తి చేసుకున్న (31) అభ్యర్థులకు ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ, మందమర్రి సేవ సమితి అధ్యక్షురాలు శ్రీవాణి రాధాకృష్ణ, ఏఐటియుసి మందమరి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సి ఎం ఓ ఏ ఐ అధ్యక్షులు రమేష్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, జీఎంవీటీసీ అడిషనల్ మేనేజర్ టి.శ్రీధర్, అశోక్ కుమార్ జీఎంవీటీసీ అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్, కాస్మోటాలజీ ట్రైనర్ ప్రీతి, ఎం వి టి సి ఇన్స్ట్రక్టర్, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రహదారి పక్కన బావితో పొంచి ఉన్న ప్రమాదం భయాందోళనలో ప్రజలు



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గాలి వారి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో ప్రధాన రహదారిలో ప్రమాదం పొంచి ఉంది. రహదారికి ఆనుకుని బావి ఉంది. . ఈ రహదారి గుండా ప్రైవే ట్ పాఠశాలల , వివిధ వాహనాలు, పశువులు, మూగజీవాలు నిత్యం రద్దీగా ఉంటుంది. రహదారి ఆనుకొని పడావు పడ్డ బావి ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గాలి వారి గూడెం ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. . పాఠశాల బస్సులు ఈ రహదారి గుండా ప్రయాణిస్తున్న క్రమంలో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ప్రజలు చెపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రధాన రహదారి వెంట ఉన్న పడావుబడ్డ బావిని తక్షణమే పూడ్చి సురక్షితమైన ప్రయాణాన్ని కల్పిం చాలని గాలి వారి గూడెం , ప్రజలు కోరుతున్నారు.

# జగిత్యాల బిజెపి పట్టణ అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 28 : జగిత్యాల పట్టణ బీజేపీ అధ్యక్షులు కొక్కు గంగాధర్ తల్లి హన్మక్కమృతి చెందగా, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శుక్రవారం కొక్కు గంగాధర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం జగిత్యాల పట్టణానికి చెందిన న్యాయవాది సర్వ గంగాధర్ తండ్రి మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు, నాయకులు సమీండ్ల శ్రీనివాస్, దామోదర్ రావు, క్యాదసు నాగయ్య, కత్రోజ్ గిరి, గిరిధర్, బడుగు రాజేందర్, ఉప్పురిరెడ్డి, క్రాంతి తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి వల్లంపల్లి ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 28 : శనివారం మేడిపల్లి మండలం వల్లంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతులపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి, చిన్నారుల ఎత్తు, బరువు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న పోషకాహారం, భోజన నాణ్యతపై సమీక్ష నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, సమతుల ఆహారం అందించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నారులకు మెరుగైన వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ మునీందర్, ఎంపీడీవో చౌడారపు గంగాధర్, వల్లంపల్లి సర్పంచ్ సట్ట భూమేష్, హౌసింగ్ పిడి, డివై ఇపిఆర్, ఎఇపిఆర్, వల్లంపల్లి సెక్రటరీ ప్రవీణ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిర్మల్ లో వైద్యులపై దాడి హేయమైన చర్య.. దాడిని తీవ్రంగా ఖండించిన కోరుట్ల ఐఎంఏ

తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మార్చి 28 : నిర్మల్ పట్టణంలో వైద్యుడు డా.సంతోష్ రాజ్, ఆసుపత్రి సిబ్బందిపై గురువారం జరిగిన దాడిని కోరుట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర నాయకులు, సీనియర్ వైద్యులు డా.అనూప్ రావు, ఐఎంఏ కోరుట్ల అధ్యక్షులు డాక్టర్ రేగొండ రాజేష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జగదీశ్వర్ లు మాట్లాడుతూ...వైద్యులు కేవలం ఒక వృత్తి నిపుణులు మాత్రమే కాదని, ప్రాణాలను కాపాడే రక్షకులని అన్నారు. ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు, ప్రాణాపాయ స్థితుల్లో ప్రతి రోజు రాత్రి పగలు తేడా లేకుండా, తమ కుటుంబాలను, వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్య సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి సేవాభావంతో పనిచేసే వైద్యులపై దాడులు జరగడం చాలా బాధాకరం అన్నారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని, ఇది మానవత్వంపై దాడిగా అభివర్ణించారు. ఇలాంటి ఘటనలు కొనసాగితే వైద్య వ్యవస్థ దెబ్బతింటుందని, చివరికి నష్టపోయేది సాధారణ ప్రజలేనని అన్నారు. ప్రతి వైద్యుడు రోగిని ఒక ప్రాణంగా చూస్తాడని, ప్రతి చికిత్స వెనుక ఎన్నో గంటల శ్రమ, నిద్రలేని రాత్రులు, మానసిక అంకితభావం ఉంటుందన్నారు. వైద్యులపై హింస అనేది వ్యక్తిగతంగా కాదు..సమాజంపై దాడి అని పేర్కొన్నారు. ఈ దాడిలో గాయపడిన వైద్యులు, సిబ్బందికి ఐఎంఏ కోరుట్ల పూర్తి మద్దతు, సంఘీభావం తెలుపుతూ, ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ప్రాణాపాయ సమయంలో అండగా నిలిచే వైద్యులను ప్రజలు నమ్మి, గౌరవించాలని, హింసకు దూరంగా ఉండాలని కోరారు. అన్ని ఆసుపత్రులకు తగిన భద్రత కల్పించాలని, ఇలాంటి ఘటనలను అరికట్టేందుకు కఠిన చట్టాలు అమలు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దోషులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రం,అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన :: జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి మార్చి 28లి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్, చిన్న గూడూరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల సరళిని పరిశీలించారు, మార్చి 14 తేదీ నుండి జిల్లాలోని (45) పరీక్షా కేంద్రాల ద్వారా (8157) మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, పరీక్షల నిర్వహణ కోసం ప్రభుత్వ సూచనల ప్రకారం ఫ్లయింగ్ స్క్వాడ్స్ (3) సిట్టింగ్ స్క్వాడ్స్ ప్రతీ కేంద్రానికి ఒక్కటి, సుమారు (528) పరీక్షల నిర్వహణ సిబ్బంది, (45) వైద్య బృందాల సిబ్బంది, అదనపు కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, నిత్య పర్యవేక్షణలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు కొనసాగడం జరుగుతుందన్నారు,చీఫ్ సూపరిండెంట్లు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నపత్రాల ఓపెనింగ్, క్లోజింగ్ ప్రక్రియ, విద్యాశాఖ ప్రధాన కార్యాలయం నుండి వైర్లెస్ సెట్ ద్వారా పర్యవేక్షణ సూచనలు జారీ చేస్తున్నారని, ఈరోజు డీఈవో వి.రాజేశ్వర్, డోర్నకల్, కురవి (6) ఏజిసి మందుల శ్రీరాములు మహబూబాబాద్, గార్ల, బయ్యారం, 6 కేంద్రాలు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ (18) కేంద్రాలలో జరుగుతున్న పరీక్షల సరళని తనిఖీ చేశారనీ,ఈ రోజు (8165) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై 99.89 శాతం నమోదు అయ్యిందని తెలిపారు, ఏప్రిల్ 16 వరకు జరిగే పరీక్షల నిర్వహణలో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో నిమగ్నమై ఉందని తెలిపారు,అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి, రికార్డులను హాజరు, వివరాలను, స్టాకును తనిఖీ చేశారు,పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తూ వారికి అర్థమయ్యే విధంగా విద్యను అందించాలని సూచించారు, అంగన్వాడి కేంద్రం పరిధిలో ఉన్న శ్యామ్, మ్యామ్, పిల్లలను గమనిస్తూ ఉండాలని, బాలింతలకు, గర్భిణీలకు, చిన్నపిల్లలకు, బలవర్ధకమైన పౌష్టిక ఆహారం అందించాలని సూచించారు,అంగన్వాడీ టీచర్లు, పిల్లల హాజరు శాతం పూర్తిస్థాయిలో ఉండాలన్నారు, అన్ని విద్యాసంస్థలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్ లపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు, ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

# మరిపెడ ట్రాక్టర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా ముదిరెడ్డి పవన్ రెడ్డి
- ఉపాధ్యక్షులుగా కోడి పాపయ్య, ఎడెల్లి సుధాకర్
- ప్రధాన కార్యదర్శిగా కోడి సర్వేశ్



తెలంగాణ కెరటం మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 28 మహబూబాబాద్ జిల్లా మరిపెడ గ్రామ ట్రాక్టర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ నూతన అధ్యక్షుడిగా ముదిరెడ్డి పవన్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా గంధసిరి కృష్ణమూర్తి, కుడితి నరసింహ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కోడి పాపయ్య, ఎడెల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా కోడి సర్వేశ్, కోశాధికారిగా సుంకరి బిక్షం, కార్యవర్గ సభ్యులుగా కోడి మల్సూర్ యాదవ్, కోడి కొమరమల్లు, నక్క మల్లేశ్, అలువాల వెంకన్న, కోడి అశోక్, బయ్య జగదీష్, యాకూబ్ పాషా, లెంకల లెనిన్, మేకల విష్ణు, బొడ్డు వెంకన్న, భాషిపంగు రంజిత్, భాషిపంగు స్వామి, భాషిపంగు సందీప్, పల్లోల్ల మహేందర్, భాషిపంగు కన్నయ్యగారి సైదులు, భాషిపంగు సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పవన్ రెడ్డి మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని, ట్రాక్టర్ యజమానుల సమస్యల పరిష్కారం కోసం తమవంతుగా కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు పవన్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.

# జాతీయ లోక్ అదాలత్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న -జిల్లా ఎస్పీ శ్రీ యం రాజేష్ చంద్ర ఐపిఎస్




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28: కామారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా న్యాయమూర్తి డా. సి హెచ్.వి వి ఆర్. వరప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, క్షణికావేశంలో ఏర్పడిన వివాదాలను సులభంగా, వేగంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ ఒక ఉత్తమ వేదిక అని తెలిపారు. అనవసర వివాదాలకు దూరంగా ఉండి, పరస్పర అవగాహనతోసమస్యలనుపరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మరియు రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల సమ్మతితో త్వరితగతిన పరిష్కారం పొందేందుకు లోక్ అదాలత్ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజీ పడదగిన కేసులు:క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ వివాదాలు, ఆస్తి విభజన, కుటుంబ మరియు వైవాహిక వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో పరస్పర సమ్మతితో రాజీ కుదుర్చుకోవచ్చు. అలాగే, సైబర్ నేరాల విషయంలో రూ. 25,000 లోపు నష్టం జరిగిన సందర్భాల్లో, కోర్టు అనుమతితో ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండానే రీఫండ్ ప్రక్రియ పూర్తి చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావడానికి అధికారులు నుంచి కానిస్టేబుల్ వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించి ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచి, వేగవంతమైన న్యాయ పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, కామారెడ్డి అదనపు కలెక్టర్ విక్టర్ , పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు అధికారులు, కక్షిదారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

## తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా మోసం చేసింది బాల్కొండ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు




తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 28 : నిజామాబాద్ జిల్లావేల్పూర్ మండల కేంద్రంలోని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నివాసం లో శనివారం రోజు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ బిఆర్ఎన్ నాయకులు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో తెలంగాణ ప్రజలకు ఎన్నికల్లో హామీలు ఇచ్చి గడిచిన రెండు సంవత్సరాలుగా 6 గ్యారంటీ అమలుపరచకుండా తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలను మోసం చేసిందని బాల్కొండ నియోజకవర్గం టిఆర్ఎన్ నాయకులు విమర్శించారు అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో 6 గ్యారంటీలో అమలు కోసం నిధులు కూడా కేటాయించకుండా ఇంకా కాంగ్రెస్ ప్రజలను మభ్యపెట్టాలని చూస్తుంది అని విమర్శించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దె నెక్కింది అని అన్నారు మేము అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలన్ని అమలు చేస్తాం అని ఎన్నికల్లో ప్రతి వేదికలో చెప్పారు ప్రజలను నమ్మించడానికి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనాడు గ్యారంటీ కార్డులను పంచి ప్రజలను మభ్యపెట్టింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 25 నెలలు కావస్తుంది కానీ ఏ ఒక్క హామీ కుడా సక్రమంగా అమలు చేయలేదు.పథకాల అమలు తక్కువ... ప్రచారం ఎక్కువ అన్న తీరున కాంగ్రెస్ పార్టీ పాలన సాగుతుంది ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రతి మహిళకు 2500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది కానీ ఇప్పటి వరకు అమలు కాలేదు. 25 నెలలుగా 2500 చొప్పున 60 000 కాంగ్రెస్ ప్రతి మహిళకు బాకీ పడింది.ఈ బడ్జెట్ లో నిధులు కేటాయించలేదు వృద్దులకు, బీడీ పెన్షన్ వాళ్లకు అధికారం లోకి రాగానే 4000 పెన్షన్ చేస్తాం అన్నారు కానీ కేసీఆర్ ఇచ్చిన 2000 మాత్రమే ఇస్తున్నారు. ఈ బడ్జెట్ లో పెన్షన్ ల పెంపు ఊసే లేదని అన్నారు. దివ్యంగులకు పెంచుతామన్న 6000 పెన్షన్ అమలకు బడ్జెట్ లో కేటాయింపులు లేవు. రైతు భరోసా 15,000, కౌలు రైతులకు 15 వేలు, రుణమాఫీ కానీ వారికీ 2,00,000 రుణమాఫీ ఈ బడ్జెట్ లో ప్రస్థావించలేదు. విద్యాభరోసా కార్డు 5,00,000 ఇస్తామన్నారు నిధుల కేటాయింపు లేదు.ఉపాధి హామీ కూలీలకు, ఆటో డ్రైవర్లకు సంవత్సరం కు 12,000 చొప్పున ఇస్తామని ఆరు గ్యారఅంటీల్లో చెప్పి బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు చేయలేదు విద్యార్థులకు 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి విద్యార్థులకు స్కూటి లు, ఫీ రియంబర్స్మెంట్ లను విస్మరించింది
ఇప్పటి వరకు పెళ్లిళ్లు అయినా ఆడబిడ్డలకు తులం బంగారం మాట బడ్జెట్ లో ఎత్తలేదు ఈ విధంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు 420 హామీలు ఇచ్చి బడ్జెట్ లో నిదులు కేటాయించకుండా ప్రజలను నమ్మించి మోసం చేసింది.. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు అయ్యే వరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుంది కాంగ్రెస్ తెలంగాణ ప్రజలకు చేసిన మోసలను ప్రజాక్షేత్రం లో ఎండగడుతుంది.ఈ సమావేశంలో నాగంపేట్ శేఖర్ రెడ్డి,బద్దం ప్రవీణ్ రెడ్డి బాల్కొండ,కల్లెడ ఏలీయా, ప్రెసిడెంట్,దాసరి వెంకటేష్, రేగుంట దేవేందర్, జైడి నాగధర్,బద్దం రవి ,బద్దం నర్సారెడ్డి ,రేగుల్ల రాములు,దొంకంటి నర్సయ్య, చౌట్పల్లి రవి, ఆర్మూర్ మహేష,రాజా పూర్ణనందం,కొలిపాక ఉపేందర్,శ్రీకాంత్, గడ్డం స్వామి, ఏలేటి రమేష్,ప్రతాప్ ,భోజపల్లి సురేష్ లోలపు సుమన్, బూరుకల కమలాకర్ డోల్ల రాజేశ్వర్, గంగారెడ్డి నడ్కుడా, నారాయణ, గంగాధర్, సూర్జీల్, శ్రీనివాస్, శంకర్ గౌడ్, ఉమా శంకర్,ఆనంద్, యూసుఫ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజి మార్గ మే రాజా మార్గం జాతీయ లోక్ అదాలత్

-శ్రీమతి బి దీక్ష అడిషనల్ జె సి జె / స్పెషల్ మొబైల్ జడ్జి కామారెడ్డి




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 28: జిల్లా ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరిత గతిన పరిష్కారం చేసేందుకు ప్రభుత్వం జాతీయ లోక్ అదాలతో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కామారెడ్డి స్పెషల్ మొబైల్ జడ్జి బి దీక్ష మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్ లో ముఖ్యంగా రాజి పడదగ్గ సివిల్,క్రిమినల్ కేసులు, చెక్ బోన్స్,మోటర్ వాహన ప్రమాద బీమా,మొదలగు కేసులను ఎరువర్గాల అంగీకారంతో సుమారుగా 50కి పైగా కేసులు ఈ స్పెషల్ మొబైల్ కోర్టు ద్వారా పరిష్కరించబడినవి అని అన్నారు. ఈ సందర్భంగా మొబైల్ కోర్ట్ లోకదాలత్ బెంచ్ సభ్యులు న్యాయవాది ఎం ఏ సలీం మాట్లాడుతూ కోర్టు పరిధిలో ఉన్న రాజి పడగల సివిల్ కేసులు, కాంపౌంటింగ్ క్రిమినల్ కేసులు వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా సులభముగా ఎటువంటి కోర్టు ఖర్చులు లేకుండాపరిష్కరించుకోవచ్చని అన్నారు. కావున కక్షిదారులు,దరఖాస్తుదారులు ఇట్టి లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకో గలరని కోరినారు. ఇట్టి కార్యక్రమంలోన్యాయవాదులు లోక్ అదాలత్ సభ్యులు శ్రీ ఎం ఏ సలీం, శ్రీ సిహెచ్ మురళి,పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది,కక్షిదారులు, దరఖాస్తుదారులు మొదలవారు పాల్గొన్నారు..ఇట్లు ఎం ఏ సలీం ( న్యాయవాది ) లోక్ అదాలత్ సభ్యుడు స్పెషల్ మొబైల్ కోర్టు కామారెడ్డి.

# లాభదాయక పంటల సాగుపై దృష్టి పెట్టాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మార్చి 28): లాభదాయక పంటల సాగుపై దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా లో ఆధునిక పద్ధతులతో లాభదాయక పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కిసాన్ మేళా పంట ప్రదర్శన మరియు అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఒకే రకమైన పంటపై ఆధారపడకుండా పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని సూచించారు. జిల్లాలో ఎక్కువగా వరి సాగుపై ఆధారపడటం వల్ల ఆశించిన ఆదాయం రాకపోతుందని, రైతులు తమ భూమిలో కొంత భాగంలో వరి సాగు చేస్తూనే మిగతా భాగంలో కూరగాయలు పండ్ల తోటలు ఉద్యానవన పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు ఒకే పంట పై ఆధారపడకుండా పంట మార్పిడి వ్యవసాయాన్ని అనుసరించాలని సూచించారు. అధిక సాంద్రత గల పత్తి సాగు రైతులకు లాభదాయకమని పేర్కొన్నారు. ఎకరానికి 25 వేల మొక్కలు నాటి వాటిని పెంచే విధంగా సాగు చేస్తే తక్కువకాలంలో దిగుబడి వస్తుందని పంట త్వరగా చేతికి అందుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించినట్లు తెలిపారు. రైతులు ఈ పద్ధతిని అనుసరించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చునని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తుందని ఎకరాకు సుమారు 51 వేల వరకు సబ్సిడీ రూపంలో మొక్కలు డ్రిప్ సిస్టం నిర్వహణ ఖర్చులు అందిస్తున్నట్లు తెలిపారు. మూడు సంవత్సరాల పాటు సాగు చేసిన తర్వాత నాలుగో సంవత్సరం ఆదాయం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ సమయంలో అంతర పంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. రైతులు నూతన పద్ధతులను నేర్చుకుని వ్యవసాయ రంగంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని పేర్కొన్నారు.

